సాక్షి

రాజన్న సిరిసిల్ల

గురువారం । 25 । ఏప్రిల్ । 2024



ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కోనరావుపేట: గొల్లపల్లి (కొలనూర్) ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ హాజరై పూజలు చేశారు.



పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం

ముస్తాబాద్: మద్దికుంటలో పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పెద్దపట్నంతో పూజలు చేసి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు.

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 41.0/27.0

ఆకాశం మేఘావృతమవుతుంది. జిల్లాలో వర్షం కురిసే అవకాశం లేదు. గాలిలో తేమ ఉంటుంది.

న్యూస్‌రీల్

భూగర్భ జలం స్థాయిని అంచనా వేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న దయానందం

సిరిసిల్లకల్చరల్: జిల్లాలో భూగర్భ జలం స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని రాష్ట్ర అర్థ గణాంక శాఖ సంచాలకుడు జి.దయానందం అన్నారు. గురువారం ఆయన జిల్లాలో పర్యటించి కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యానవన, భూగర్భ జల శాఖ అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల పరిస్థితి, దిగుబడుల్లో వస్తున్న తేడాలకు కారణాలను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో భూగర్భ నీటి మట్టం ఎంత మేరకు పడిపోయిందని విచారణ జరిపారు. ఆయా మండలాల్లో జలవనరులపై ఆధారపడి సాగు చేస్తున్న పంట దిగుబడుల్లో తేడాలను అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి ప్లానింగ్, స్టాటిస్టికల్ అధికారుల పని తీరును మరింత మెరుగు పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అర్థగణాంక శాఖ సహాయ సంచాలకుడు ఎంవీ రమణ, ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీదలకు ఉచిత న్యాయ సాయం



జడ్జి శ్రీలేఖను సన్మానిస్తున్న అధికారులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): బీదలకు న్యాయం అందించేందుకు ఉచిత న్యాయ సాయాన్ని లీగల్ సర్వీసెస్ ద్వారా అందిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి ఆర్.శ్రీలేఖ అన్నారు. బుధవారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సులో మాట్లాడారు. తమ హక్కులను కాపాడుకోవడానికి న్యాయస్థానాలను ఆశ్రయించాలని అన్నా రు. అనంతరం జడ్జి శ్రీలేఖను ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం, లీగల్ సర్వీసెస్ మెంబర్ చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, మల్లేశ్ యాదవ్, జ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుస్మిత, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ మమత, వృద్ధులు పాల్గొన్నారు.

సొంతగూటికి ఎంపీపీ బండ మల్లేశం



బీజేపీలో చేరుతున్న ఎంపీపీ బండ మల్లేశం

వేములవాడ: అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్న వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, నాయకులు గోపు బాలరాజులు తిరిగి సొంతగూటికి చేరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్ సమక్షంలో బుధవారం బీజేపీలో చేరారు. వీరికి బండి సంజయ్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న డీఈవో రమేశ్‌కుమార్

కోనరావుపేట: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని డీఈవో రమేశ్ కుమార్ అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పి స్తున్నామని, తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దూస రఘుపతి, ఎస్సై ఆంజనేయులు, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి, రామ్‌నాథ్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, హెచ్‌ఎం రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ తాళ్లపెల్లి మంగ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఏకపాత్రాభినయాలు ఆకట్టుకున్నాయి.

భళా.. బాలిక

- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన బాలికలు
- సెకండియర్ కన్నా తక్కువగా ఫస్టియర్ రిజల్ట్స్
- అగ్రభాగంలో కరీంనగర్, ఆఖరున పెద్దపల్లి
- ఒకేషనల్‌లో అగ్రభాగంలో నిలిచిన పెద్దపల్లి



సాక్షిప్రతినిధి, కరీంనగర్:

ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలికలు సత్తాచాటారు. బుధవారం ప్రకటించిన మొదటి,రెండో విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ రాష్ట్రంలోనే 5వ, 4వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలో తక్కువ ఫలితాలు నమోదవడం గమనార్హం. మొదటి సంవత్సరం విద్యార్థుల కన్నా రెండో సంవత్సరం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తంగా ఇంటర్ రెండు విద్యా సంవత్సరాల్లో కరీంనగర్ అగ్రభాగం దక్కించుకోగా, ఆఖరుస్థానంలో పెద్దపల్లి, రెండు, మూడు స్థానాల్లో సిరిసిల్ల, జగిత్యాల నిలిచాయి. రెగ్యులర్ ఇంటర్‌లో ముందంజలో ఉన్న కరీంనగర్ ఒకేషనల్‌లో వెనకబడగా, పెద్దపల్లి అగ్రభాగాన నిలిచింది.

బాలికలదే పైచేయి..

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో కరీంనగర్ 5వ స్థానంలో, రాజన్నసిరిసిల్ల 13వ, జగిత్యాల జిల్లా 25వ, పెద్దపల్లి 31వ స్థానంలో నిలిచాయి. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో కరీంనగర్ నాలుగోస్థానం, రాజన్నసిరిసిల్ల 15వ, జగిత్యాల 21వ, పెద్దపల్లి 31వ స్థానం దక్కించుకున్నాయి. ఈ ఫలితాల్లోనూ బాలికలే హవా చాటారు. బాలురకన్నా పైచేయి సాధించారు. కరీంనగర్ జిల్లా పరిధిలో బాలురు 56.13శాతం, బాలికలు 63.41 శాతం, సిరిసిల్లలో బాలురు 45శాతం, బాలికలు 57.79శాతం, జగిత్యాలలో బాలురు 36శాతం, బాలికలు 51.69శాతం, పెద్దపల్లిలో బాలురు 31.45, బాలికలు 46.31శాతం మేర ఫలితాలు సాధించారు.

ఒకేషనల్‌లో ఇలా

ఉమ్మడి జిల్లాలో ఒకేషనల్ మొదటి సంవత్సరంలో పెద్దపల్లి 50.92శాతం, సిరిసిల్ల 47.73శాతంతో తొలి, రెండోస్థానాలు దక్కించుకోగా, జగిత్యాల 44.15శాతం, కరీంనగర్ 42.64 శాతంతో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ఒకేషనల్ రెండో సంవత్సరంలో పెద్దపల్లి 63.55శాతం, రాజన్నసిరిసిల్ల 63.01శాతం, కరీంనగర్ 57.62శాతం, జగిత్యాల 55.89శాతం ఫలితాలు సాధించాయి.

- మైనార్టీ కళాశాలల్లో పెద్దపల్లి 74.63శాతం, కరీంనగర్ 72.46శాతం, జగిత్యాల 71.21శాతం. సిరిసిల్ల 53.66శాతం ఫలితాలు సాధించాయి.
- మోడల్ స్కూళ్లలో పెద్దపల్లి 49.83శాతం, కరీంనగర్ 47.61శాతం, జగిత్యాల 58.96శాతం, సిరిసిల్ల 59.29శాతం ఫలితాలు నమోదు చేశాయి.
- ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలల విషయానికి వస్తే పెద్దపల్లి 35.57శాతం, కరీంనగర్ 36.14 శాతం, జగిత్యాల 38.59 శాతం, సిరిసిల్ల 46.86 శాతం ఉత్తీర్ణతను సాధించాయి.

ప్రథమ సంవత్సరం విద్యార్థుల హాజరు.. ఫలితాలు

జిల్లా	హాజరు	ఉత్తీర్ణత	శాతం
కరీంనగర్	15,058	9,548	63.41
రాజన్నసిరిసిల్ల	3,542	2,047	57.79
జగిత్యాల	5,717	2,955	51.69
పెద్దపల్లి	4,120	1,908	46.31

ద్వితీయ సంవత్సరం

జిల్లా	హాజరు	ఉత్తీర్ణత	శాతం
కరీంనగర్	13,407	9,974	74.39
రాజన్నసిరిసిల్ల	3,180	2,083	65.05
జగిత్యాల	5,741	3,691	64.29
పెద్దపల్లి	4,007	2,377	59.32

నామినేషన్లకు నేడే ఆఖరు



బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ తరఫున రెండోసెట్ నామినేషన్ దాఖలు చేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయ, స్వరూపరాణి, తదితరులు

- మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశం
- ఇప్పటి వరకు 40 మంది 60 సెట్లు దాఖలు
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు ఖరారు
- ఇండిపెండెంట్‌గా ప్రవీణ్‌రెడ్డి నామినేషన్

సాక్షిప్రతినిధి,కరీంనగర్:

కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల పర్వం చివరిదశకు చేరింది. గురువారం నామినేషన్ల సమర్పణకు ఆఖరు రోజు. ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. 25వ తేదీన ప్రక్రియ ముగియనుంది. మధ్యాహ్నం 3గంటల వరకు దరఖాస్తు చేసుకునే వీలుంది. 26వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. ఉపసంహరణకు 29వ తేదీ వరకు గడువు ఉంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటి వరకు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలు, గుర్తింపులేని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు వేశారు. మొత్తంగా 40 మంది 60 సెట్లు దాఖలు చేశారు.

బుధవారం 23 నామినేషన్లు

బుధవారం 23నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. 13 మంది అభ్యర్థుల తరఫున 23 నామినేషన్ పత్రాలు అందించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు తరఫున ఆయన సతీమణి రేఖ రెండుసెట్లు దాఖలు చేశారు. అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తరఫున మంగ రామచంద్రం ఒక సెట్ నామినేషన్ వేశారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరఫున కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ చైర్ పర్సన్లు కనుమల్ల విజయ న్యాలకొండ అరుణ, కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి, కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత, అక్కన్నపేట జెడ్పీటీసీ భూక్యా మంగ రెండోసెట్ దాఖలు చేశారు. వినోద్‌కుమార్ తరఫున సుధగోని శ్రీనాథ్ మూడోసెట్‌ను దాఖలు చేశారు.

కాంగ్రెస్‌లో లుకలుకలు

కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు పేరును అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు ముగిసేందుకు మరో 24గంటల సమయం మాత్రమే మిగిలి ఉన్న సమయంలో వెల్లడైన ఈ ఆదేశాలు ఇంతకాలం పార్టీలో కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదించాయి. ఇదే సమయంలో మొదటి నుంచి ఎంపీ అభ్యర్థిగా అప్పట్లో హామీ పొందిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి తరఫున ఆయన అనుచరులు బుధవారం నామినేషన్ వేశారు. ప్రవీణ్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తామని ఆశపెట్టి, ఆఖరు నిమిషంలో తన టికెట్ మార్చడంపై ఆయన, ఆయన వర్గీయులు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ సీటును పార్టీ పెద్దలు చెప్పారని త్యాగం చేస్తే.. తమ త్యాగానికి అర్థం లేకుండా పోయిందని వాపోతున్నారు.

బరిలో ఉంటారా?

ఈ నేపథ్యంలో ప్రవీణ్‌రెడ్డి బరిలో ఉంటారా? లేక అధిష్ఠానం బుజ్జగింపులతో దిగి వస్తారా? అన్న కొత్త చర్చ పార్టీలో మొదలైంది. ఇటీవల ఆయన్ను హైదరాబాద్ పిలిచిన అధిష్ఠానం ఆయనకు సరైన హామీ ఇవ్వలేదని సమాచారం. దీంతో తన, తన అనుచరుల రాజకీయ భవిష్యత్తు కోసం బరిలో నిలవాలని నిర్ణయించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆయన్ను బుజ్జగించేందుకు రంగంలోకి దిగినట్లు తెలిసింది. కానీ, ప్రవీణ్‌రెడ్డి వారి మాట వింటారా? గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానం అమలుకాని నేపథ్యంలో కొత్తగా ఏం హామీ ఇస్తారు? ఎలా దారికి తెచ్చుకుంటారు? అన్న విషయం ఆసక్తికరంగా మారింది.

పేరు: వెలిచాల రాజేందర్‌రావు



విద్యార్హత: ఎంబీఏ, ఉస్మానియా యూనివర్సిటీ
వృత్తి: పోచంపాడ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లిమిటెడ్
రాజకీయ జీవితం: 2004లో చొప్పదండి నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా పోటీ, 2007–09 ప్రజారాజ్యం జిల్లా అధ్యక్షుడు 2009లో ఎంపీ అభ్యర్థిగా కరీంనగర్ నుంచి పోటీచేసి మూడోస్థానంలో నిలిచారు.

ప్రణాళికాబద్ధంగా ఎన్నికల నిర్వహణ

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్



వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

సిరిసిల్లకల్చరల్: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఆయన పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించి రెండు రోజుల్లో తుది ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. ప్రతీ ఓటరుకు ఓటరు స్లిప్ అందేలా చూడాలన్నారు. వేసవిలో జరిగే ఎన్నికల దృష్ట్యా ఆయా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన నీడ, ఇతర వసతులపై దృష్టి సారించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తులు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. మే 13న మాక్ పోలింగ్ నిర్వహించి ప్రతీ రెండు గంటలకు నివేదికలు అందజేసేలా సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యాక అందజేసే నివేదికలు ఎలాంటి అనుమానాలకు తావిచ్చేలా సిబ్బంది వ్యవహారం ఉండకూడదని హెచ్చరించారు. సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, సీపీవో శ్రీనివాసాచారి, ఏవో రాంరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రుద్రంగి(వేములవాడ): జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం రుద్రంగి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిష్పక్షపాతంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. యువత గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం రుద్రంగి సరిహద్దులోని పోలీసు చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీల రిజిష్టర్‌ను, సిబ్బంది వాహన తనిఖీలు చేయు విధానాన్ని పరిశీలించారు. కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి రూ.65,99,900 స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు. ఎస్పీ వెంట రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి

- డమ్మీ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నాయి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామారావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఎల్లారెడ్డిపేట క్లస్టర్, వీర్నపల్లి మండల క్లస్టర్‌స్థాయి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశాలు వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన మాటాడుతూ కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చుకుని ప్రతీ ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందించామన్నారు. అయితే, అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజలు అసహనంతో ఉన్నారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ డమ్మీ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నారని, ఇందుకు కరీంనగర్ కాంగ్రెస్ నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజలకు తెలియని వ్యక్తిని పోటీ చేయించడమే నిదర్శనమన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ను గెలిపించడానికే కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టిందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయని, సామాన్యుల జీవితం పెనుభారమైందని పేర్కొన్నారు. బండి సంజయ్ మతం మాట తప్ప అభివృద్ధిపై ఎన్నడూ మాట్లాడరని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందని, గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ సిరిసిల్లకు వస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొందిన నాయకులు.. కష్టకాలంలో కేసీఆర్‌ను వీడిపోతున్నారని, వారికి ప్రజల్లో ఏనాడూ గుర్తింపు ఉండదని కేటీఆర్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్ గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలని కేటీఆర్ కోరారు.

కొనుగోళ్లలో జాప్యంపై ఆందోళన



ఆందోళన చేస్తున్న రైతులు

కోనరావుపేట: మండలంలోని గోవిందరావుపేట తండాలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ల జాప్యంపై బుధవారం రైతులు ధాన్యం బస్తాలతో రోడ్డుపై ఆందోళన చేపట్టారు. వారం రోజులుగా కేంద్రానికి లారీలు రావడం లేదని, తూకం వేసిన ధాన్యం బస్తాలు పేరుకుపోతున్నాయని, మిగిలిన ధాన్యాన్ని తూకం వేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రజావ్యతిరేక బీజేపీకి బుద్ధి చెప్పాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలోనే నాన్‌లోకల్ వ్యక్తులు మార్నింగ్‌వాక్ పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు మరోసారి కృషి చేస్తున్నారని అన్నారు. బీజేపీ ఏటా నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని, జన్‌ధన్ ఖాతాల్లోకి రూ.16లక్షలు వేస్తామని మోసం చేశారన్నారు. దీంతో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కారణమయ్యారని తెలిపారు. ప్రశ్నించే వారిని తొక్కేస్తూ సుమారు 140 మంది ఎంపీలను బహిష్కరించిన బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి కాబట్టే వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల్లో భావోద్వేగాన్ని నింపి ఓట్లు దండుకోవాలని చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. వేములవాడలో నాన్ లోకల్ నాయకులు వచ్చి మార్నింగ్ వాక్‌ల పేరిట బాగున్నారా? అని మాట్లాడే మాటలను ప్రజలు గమనించాలన్నారు. ప్రతీ కార్యక్రమం, మీ కష్టసుఖాల్లో మీ వెంట ఉండే నాయకత్వాన్ని గమనించి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగారం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేశ్, నాయకులు దాడి మల్లేశం యాదవ్, అంబడి చందు, మేండే రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత మొదలైంది

- కరీంనగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్



వాకర్స్‌తో కలిసి ప్రచారం చేస్తున్న వినోద్‌కుమార్

వేములవాడ: ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నాలుగు నెలల్లోనే వ్యతిరేకత మొదలైందని కరీంనగర్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం వేములవాడలోని పలు ప్రాంతాల్లో మార్నింగ్ వాక్‌లో జెడ్పీ చైర్ పర్సన్ అరుణ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు, దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి తమిళనాడుకు నీటిని తరలించే కుట్రలు చేస్తోందని, పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి గోదావరి బేసిన్‌లో తెలంగాణ నీటి వాటా ఎంతనో తేల్చాకనే మాట్లాడాలన్నారు. నదుల అనుసంధానంపై రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరి ఎండకు ఎండి, వానకు తడిసిపోతున్నాయని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కొత్తపల్లి–మనోహరాబాద్ వరకు రైల్వేలైన్ తెచ్చానని, మరో ఏడాదిలో వేములవాడకు రైలు వస్తుందన్నారు. కొండగట్టు ఆలయం రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో 332 ఎకరాల ఫారెస్ట్ భూములను కొండగట్టు ఆలయానికి అప్పగించడం జరిగిందన్నారు.

ఘనంగా గరుడసేవోత్సవం

గంభీరావుపేటలో నిర్వహిస్తున్న సీతారామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీసీతారామస్వామి గరుడసేవపై భక్తులకు దర్శనమిచ్చారు. పురవీధులన్నీ రామనామస్మరణతో మారుమోగాయి. పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహారతులు సమర్పించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు జై శ్రీరాం అంటూ సేవను ముందుకు లాగారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయంలో హెచ్చరిక, బలిహరణం, గరుడప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

– గంభీరావుపేట(సిరిసిల్ల)



ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల జయకేతనం

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ, గురుకులాలు, మోడల్ స్కూళ్ల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలల కీర్తిని చాటారు. గంభీరావుపేట మండలంలోని కేజీబీవీ నూరుశాతం సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.

వందశాతం ఉత్తీర్ణత సాధించిన గంభీరావుపేట కేజీబీవీ


జ్యోతి


కీర్తన

గంభీరావుపేట: ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సెకండియర్ ఫలితాల్లో గంభీరావుపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 46మంది పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్‌లో 83శాతం ఫలితాలు సాధించారు. సీఈసీ ఫస్టియర్‌లో స్పందన 430, ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫస్టియర్‌లో శరణ్య 462 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. అలాగే గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో 94శాతం, ఫస్టియర్‌లో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో జ్యోతి, నిత్య, నందిని, ఫస్టియర్‌లో కీర్తన, స్వాతిలు టాపర్లుగా నిలిచారు. దమ్మన్నపేట మోడల్ స్కూల్‌లో ఫస్టియర్‌లో 93శాతం, సెకండియర్‌లో 96శాతం ఫలితాలు సాధించారు. విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ వెంకటనాయక్, రమేశ్, కేజీబీవీ ప్రత్యేకాధికారి వసంత అభినందించారు.


జి. గంగాభవాని


ఎం.ప్రసన్న


జి.వైష్ణవి


పి.హాసిని


కె. వైష్ణవి


పి.హాశ్విత


వె.అశ్విని


సీహెచ్.రేష్మ

కేజీబీవీలో మెరిసిన ప్రతిభా సుమాలు

సిరిసిల్లకల్చరల్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉత్తమ ఫలితాలు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో జి. గంగాభవానీ 987/1000 సాధించగా మర్రిపెల్లి కేజీబీవీ ఎం ప్రసన్న 978, సీఈసీలో తంగళ్లపల్లి విద్యార్థిని జి.వైష్ణవి 911 మార్కులు సాధించి జయకేతనం ఎగరేశారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో కె.వైష్ణవి 433, ఎంపీసీలో జి హస్విత 440, డి.హారిక 452, సీఈసీలో వై అశ్విని 440, ఎంపీహెచ్‌డబ్ల్యూలో సీహెచ్.రేష్మ 480 మార్కులు సాధించి సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 205 మంది పరీక్షలకు హాజరు కాగా 174 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 271 మంది హాజరై 230 మంది పాసయ్యారు. 85శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


ఎండీ అసీన్


తిరు మల్లేశ్

చందుర్తి: చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 108 మంది పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 71 మందికి 63 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ సెకండియర్‌లో ఎండీ ఆసిన్ 955 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. తిరుమల్లేశ్ 953, గడికొప్పుల సౌమ్య 942 మార్కులు సాధించారు. ఫస్టియర్ బైపీసీలో సీహెచ్.రాంచరణ్ 450, అశ్విని 445 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, అధ్యాపకులు అభినందించారు.

'గురుకుల' విద్యార్థుల సత్తా


బంటు శివసాయి


బొబ్బిలి నరేశ్

ముస్తాబాద్: ఇంటర్ ఫలితాల్లో ముస్తాబాద్ సాంఘీక సంక్షేమ ఎస్సీ బాలుర గురుకులం విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ సెకండియర్‌లో బంటు శివసాయి 973 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. బైపీసీలో బొబ్బిలి నరేశ్ 927 మార్కులు, ఎంపీసీ ఫస్టియర్‌లో మాచర్ల అభిషేక్ 455, మూల జస్వంత్ 452 సాధించారు.

వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు


పి.శ్రావంతి


చైతన్య

వీర్నపల్లి: వీర్నపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ఫసియర్‌లో పి.శ్రావంతి 431, చొప్పరి చైతన్య 407 మార్కులు, సెకండియర్‌లో కె.నవ్య 958 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ విశ్వనాథం తెలిపారు.

సత్తాచాటిన 'మోడల్' విద్యార్థులు


క్యారం అక్షయ


రుహాన్సీ


స్ఫూర్తి

ముస్తాబాద్: ఇంటర్ ఫలితాల్లో నామాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఫస్టియిర్‌లో 101 మందికి 50 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ తెలిపారు. సెకండియర్ ఫలితాల్లో 72 మందికి 30 మంది ఉత్తీర్ణత(41.66శాతం) సాధించారన్నారు. ఇందులో క్యారం అక్షయ సెకండియర్ ఎంపీసీలో 959 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. రుహాన్సీ (బైపీసీ సెకండియర్) 876, ఈరవేణి స్ఫూర్తి (ఎంపీసీ ఫస్లియర్) 452, చందన (బైపీసీ ఫస్టియర్) 409, శ్వేత (సీఈసీ ఫస్టియర్) 426 మార్కులు సాధించారన్నారు.

మర్రిపల్లి 'కేజీబీవీ' విద్యార్థుల ప్రతిభ

వేములవాడరూరల్: ఇంటర్మీడియట్ ఫలితా ల్లో వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సరంలో ఎం.ప్రసన్న 978 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచినట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి శకుంతల తెలిపారు. బి.రుచిత 940 మార్కులు, మొదటి సంవత్సరంలో పి.హాశ్విత 453, ఎస్.రిషిత 426 మార్కులు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ శకుంతల పేర్కొన్నారు.

మెరిసిన గురుకులాల విద్యార్థినులు

తంగళ్లపల్లి: ఇంటర్ ఫలితాల్లో తంగళ్లపల్లి మండలంలోని పలు గురుకులాల విద్యార్థినులు సత్తాచాటారు. పి.ప్రభావిత బైపీసీలో 991, జి.వైష్ణవి 911, డి.హారిక 452, వై.అశ్విని 440, సీహెచ్.రేష్మ 480 మార్కులు సాధించారు. మైనారిటీ రెసిడెన్షియల్‌లో బైపీసీలో సీహెచ్.మీనాక్షి 973, జె.స్నేహ 430 మార్కులు సాధించారు. బద్దెనపల్లి గురుకులంలో కె.మాధురి 984, ఎం.నందిని 975, జి.అపరంజిత 961, అక్షిత 970, బి.అంకిత 953, సింధూజ 978, యమున 977, కె.శృతి 975, బి.స్పందన 971, కె.మానస 967, ప్రథమ సంవత్సరంలో బి.మమత 435, ఎం.చందన 429, బి.హరిప్రియ 428, డి.వర్షిని 425, జి.అక్షయ 460, కె.కీర్తన 460, మానస 457, వర్షిత 456 మార్కులు సాధించారు.

రుద్రంగిలో 88.13 శాతం ఉత్తీర్ణత

రుద్రంగి: ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రథమ సంవత్సరంలో 59.70 శాతం, ద్వితీయ సంవత్సరంలో 88.13 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఫస్టియర్ ఎంపీసీలో కేలేటి సనశ్విని 432, పీసరి అక్షయ 430, ఉప్పులూటి రుచిత 407, బైపీసీలో బండారు అమూల్య 397, లంకదాసరి వైష్ణవి 396, దేశవేణి పూజిత 381, సీఈసీలో గండి నందిని 379, బొల్లి దీప 354, లక్కాకుల అభిరామ్ 319, సెకండియర్ ఎంపీసీలో బొడిగె సాయిప్రసన్న 915, పోసు లయవర్ధన్ 911, లావుడ్య అశ్విత, 902, బైపీసీలో గుగులోతు నిఖిత 919, లగిశెట్టి పూజ భూమేశ్ 899, చింతం సుజాత 894, సీఈసీలో పుల్లూరి మహేశ్వరి 906, నేవూరి మేఘన 901, లింగ వైశాలి 888 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.

కోనరావుపేట మండలంలో..

కోనరావుపేట: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. మోడల్ స్కూల్‌లో ఫస్టియర్‌లో 120 మంది పరీక్ష రాయగా 114 మంది పాసై 95శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 78 మందికి 74 మంది పాస్ కాగా 95శాతం ఉత్తీర్ణత సాధించారు.

మోడల్ స్కూల్ టాపర్లు వీరే.

మొదటి సంవత్సరం ఎంపీసీలో కుడుకల అమూల్య(462/470), బెదిరె అమూల్య(461), జిల్లెల్ల దివ్య(459), సాసాల గాయత్రి (459) టాపర్లుగా నిలిచారు. బైపీసీలో బుర్రవేణి శ్రీజ (432/440), సీఈసీలో ఎం. హాసిని (455/500) సాధించారు. సెకండియర్ బైపీసీలో లోకుర్తి సౌమ్య (976), ఎంపీసీలో దాదె తేజస్విని (954), కొండ హన్సిత (925) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కంకణాల సాగర్ తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

జూనియర్ కళాశాలలో..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 85శాతం, ఎంపీసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో యశ్వంత్ (423/470), దప్పుల దర్శన్ (423/470), మల్యాల సుజిత్ 423, బైపీసీలో కుంట కావ్యశ్రీ (395/440), బో యిని కావ్య 385/440), సీఈసీలో షేక్ సమ్రీ న్ (388/500). చెకుట మమత (380/500), దర్ర అశ్విని (380/500), హెచ్ఈసీలో రాయిని సాయి (328/500), ఇస్లావత్ మధుకర్ (326/500) మార్కులు సాధించారు. రెండో సంవత్సరంలో 88శాతం ఉత్తీర్ణతను సాధించగా ఎంపీసీలో మానుక రాకేశ్ (933), దుంపెట రమ్య(835), బైపీసీలో చిలుక వినయ్ (841), పంబాల గణిత (789), సీఈసీలో షేక్ ఫరియాన్‌బేగం (632), దాసరి పూజిత (781), హెచ్‌సీలో దూస స్వప్న (762), బిజ్జి భాను ప్రకాశ్ (686) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ భూమేశ్ తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఉపాధి వేటలో ఆగిన ఊపిరి..

- గల్ఫ్‌లో మృతిచెందిన తండ్రి
- 25 రోజుల తర్వాతస్వగ్రామానికి మృతదేహం
- తలకొరివి పెట్టిన పెద్ద కూతురు


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

వేములవాడ: ఉపాధి కోసం ఉన్న ఊరును విడిచి ఇరవై ఏళ్ల క్రితం గల్ఫ్‌కు వెళ్లిన ఓ వ్యక్తి అక్కడే మృతిచెందాడు. 25 రోజుల తర్వాత మృతదేహం స్వగ్రామానికి చేరడంతో కుటుంబ రోదనలు మిన్నంటాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ పట్టణం బాలానగర్‌కు చెందిన దుర్శెట్టి కొండయ్య (58)కు భార్య పుష్పలత, ముగ్గురు కూతుళ్లు రాణి, నవీన, మౌనిక ఉన్నారు. వీరిలో ఇద్దరు కూతుళ్ల వివాహం జరిపించాడు. వీరిలో ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లకు చేసిన అప్పులు తీర్చే మార్గంలేక కొండయ్య దుబాయ్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో 25 రోజుల కింద బ్రెయిన్‌స్ట్రోక్‌తో అక్కడే మృతిచెందాడు. బుధవారం కొండయ్య మృతదేహం స్వగ్రామానికి చేరడంతో కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. స్థానికులు చందాలు పోగుచేసి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు రాణి తండ్రి చితికి తలకొరివి పెట్టింది. కొండయ్య మృతిపట్ల కౌన్సిలర్ అన్నారం ఉమా రాణి శ్రీనివాస్‌కు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యూనిక్ కంపెనీ మోసాలపై కేసులు నమోదు

సిరిసిల్ల క్రైం/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో యూనిక్ కంపెనీ మోసాలపై పలువురిపై ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వెంకటాపూర్‌లో 800 మంది వద్ద పాలసీలు తీసుకున్న ఏజెంట్ సునీల్‌పై కేసు నమోదు చేశామన్నారు. జక్కు లక్ష్మి 49 నెలలు కిస్తీలు కట్టగా, పాలసీ గడువు ముగిసినా డబ్బులు ఇవ్వలేదు. దీనిపై ఏజెంట్ దీగొండ సునీల్‌ను పలుసార్లు సంప్రదించినా దాటవేశాడని పేర్కొన్నారు. పొన్నం సరిత అనే ఏజెంట్‌ను పెట్టుకొని వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, అగ్రహారం గ్రామాల్లో వందలాది మంది వద్ద పొదుపు డబ్బులు వసూలు చేశారన్నారు. టర్మ్ పాలసీ గడువు ముగిసినా ఎవరికి తిరిగి డబ్బులు ఇవ్వలేదని, పేదలను నమ్మించి మోసం చేసిన సరిత, సునీల్‌పై కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. ఇంకా ఎవరైనా బాధితులుంటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్‌లో యూనిక్ కంపెనీ బాధితులు ఇప్పటికే ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

'ఎస్‌వీజేసీ' విజయదుందుబి



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌వీజేసీ యాజమాన్యం

కరీంనగర్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో ఎస్‌వీజేసీ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఫస్టియర్‌లో బైపీసీ ఈ.దిలీప్(438), ఎంపీసీ టి.లిఖిత్‌గౌడ్(467), ఎంఈసీ వినయ్(488), సీఈసీ ఎం.వైష్ణవి(481), టి.కల్యాణి (466), పి.లిఖిత(466), ఎం.స్ఫూర్తి(465), ఎస్.లావణ్య(465), సీహెచ్.తేజరామ్(465), కె.అక్షర(463), కె.కార్తీక్(463), ఎస్.రక్షిత(463), ఎన్.వర్షిత(463), పి.అనన్య(463), బైపీసీలో ఈ.దిలీప్(438), ఈ.హర్షిత(436), స్ఫూర్తి(435), కె.రోహిణి(433), జె.పద్మశ్రీ(433), ఎస్.రిషిత(433), ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జి.గణేశ్ (989),జె.సంతోష్(989), బి.రాహుల్(989), జి.సాయి భువన(988), జె.హర్షిత(987), ఏ.అంజుశ్రీ(986), ఎం.శ్రీరామ్(986)మార్కులు సాధించారు. వీరిని డైరెక్టర్లు మహిపాల్, వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోశ్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

'సాన్వీ' జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న సాన్వీ కరస్పాండెంట్లు మునీందర్, ప్రసాద్

కొత్తపల్లి(కరీంనగర్): రేకుర్తిలోని సాన్వీ డిఫెన్ అకాడమీ, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో జయకేతనం ఎగురవేసినట్లు యాజమాన్యం ఎర్రంశెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్ తెలిపారు. ఇంటర్ సెకండియర్‌లో పొగాకు విశాల్ 985, దిడ్డి సాయిచరణ్ 979, విజ్ఞాన్ రెడ్డి 978, నస్పూరి ప్రసిదేర్ 976, లాడే అభిలాష్ 968, ఈశ్వర్ 959 మార్కులు సాధించగా, ఫస్టియర్‌లో రాజు, శివరాంగౌడ్, రాజకుమార్, మనిచరణ్ తేజలు 464,458,457 మార్కులు సాధించారన్నారు.

హ్యాండ్లూమ్ టెక్నాలజీలో సీట్లు

సిరిసిల్లకల్చరల్: ఒడిశా రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో రాష్ట్రానికి కేటాయించిన 9 సీట్ల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత జౌళి శాఖ సంచాలకుడు సాగర్ తెలిపారు. 15 ఏళ్లు నిండి, పదో తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తునకు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకోసం జౌళిశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అవార్డులకు ఆహ్వానం

హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కమిషన్ అందించే సంత్ కబీర్ అవార్డు, జాతీయ హ్యాండ్లూమ్ అవార్డు కోసం అర్హులైన చేనేత కార్మికులు, డిజైనర్లు, మార్కెటర్లు మే 20 లోపు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

మెరిసిన 'అల్ఫోర్స్' విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి(కరీంనగర్): ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్, మహారాష్ట్రలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో మెరిశారు. కరీంనగర్‌లోని అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి టాపర్లను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి సన్మానించి అభినందించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470మార్కులకు గాను టి.శృతి, సి.హెచ్.శ్రీహిత, వి.ప్రణవి, ఏ.శశిప్రీతమ్, కె.వర్షిత్, కె.రుత్విక్, ఎస్.కార్తికేయ, కె.సృజల్, టి.వర్షిత, యమ్.శ్రీవర్ష, పి.జి.ప్రియామృత, కె.వర్షిణి, ఇ.ప్రసన్న, యమ్.రుత్విక, జి.లక్ష్మీప్రసన్న, కె.అభిలాష్‌లు 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచా రు. 65 మంది విద్యార్థులు 467మార్కులు, 117 మంది 466మార్కులతో సత్తాచాటారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో 440మార్కులకుగాను బి.నీలిమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమస్థానంలో నిలవగా 8మంది 437 మార్కులు, 25 మంది 436మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో 500 మార్కులకు గాను టి.అఖిల్ 494మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమర్యాంకులో నిలవగా.. ఎం.సహస్రరెడ్డి 493, వి.అక్షయ్‌వర్ధన్ 493, సీఈసీలో 500 మార్కులకు గాను ఎస్.సృష్టిత 492, బి.గ్రీష్మ 491 మార్కులు సాధించినట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000మార్కులకు గానూ కె.కార్తీక్‌బాబు, టి.సాహిత్యలుత 993మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటిస్థానం నిలవగా, ఎల్.హర్షిత, బి.నిహారిక 992, ఎం.పల్లవి, డి.శివాంజలి, పి.విశ్వాణి, కె.మిత్రా, ఎల్.అస్మిత, మారియామావిన్, జి.ఉమాకాంత్ 991మార్కులతో సత్తాచాటడం సంతోషంగా ఉందన్నారు. బైపీసీలో 1000 మార్కులకుగాను సి.హెచ్. నిఖిల్, బి.అమిత 990, ఏ.శ్రీనిధి మార్కులు సాధించారు. సీఈసీలో ఎం.వినమ్రత, జి.మహేష్‌కుమార్‌లు 974, నిమ్రా అజ్మీ 978, ఎం.నజీర్ 972 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'ట్రినిటి' ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల అధినేత ప్రశాంత్‌రెడ్డి

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో ×ట్రినిటి¥ విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను ఎ.యశ్వంత్, సీహెచ్ మణిదీప్, బి.వైశాలి, అస్పియా నూరిన్, జి.అజయ్, ఏ.సాత్విక్, టి.రవళి 468 రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులు సాధించారు. షిఫా షకీల్, బి.సాహితి, బి.శ్రావ్య, ఎస్.వైష్ణవి, ఎస్.సంజన, కె.ప్రణతి, పి.శ్రావ్య, బి.హితేష్, డి.మహేశ్, బి.డేవిడ్ రాజు, ఆర్. నవదీప్, ఎస్.మేఘన, ఓ.శ్రీచందన, ఏరం నాజ్, 15 మంది 467మార్కులు, 23 మంది 466 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 449 మార్కులకు బి.సింధు 438 మార్కులు, జె.అంజనీ, సుమయ్య ఫాతిమా, అనీకా ఇఫ్ఫాత్, టి.ప్రసన్న, ఆర్.సృజనకుమార్, 5 మంది 437 మార్కులు, 9 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను జి.రమ్య 487 మార్కులు, మేఘనాథ్ 485 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో 500 మార్కులకుగాను రిషిక శర్మ 488 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి.ప్రశాంత్ 992 మార్కులు, ఎస్.అభినయ 991 మార్కులు ఎన్.లహరి, పి.శ్రీవిద్య, వి.శ్రీతేజ, టి.ప్రవళిక, జి.మహాలక్ష్మి, ఐదుగురు 990 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో నిదా హర్మిన్, కె.రాణి, మెం జబీన్ 990 మార్కులు సాధించారు. 989 మార్కులు ఆరుగురు, 988మార్కులు నలుగురు సాధించారు. సీఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను డి.సంజన 976 మార్కులు సాధించారు. కళాశాలల ఫౌండర్, చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇలాంటి ఫలితాలు సాధించడం సాధ్యమైందని, రానున్న కాలంలో మరింత ఉన్నతమైన విద్యార్థులను తయారు చేయడంలో ట్రినిటి విద్యాసంస్థలు ముందుంటాయని తెలిపారు. చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి నందాల సాయికిరణ్ యుపీఎస్సీ పరీక్షలో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించారని తెలిపారు.

'ఎస్ఆర్' సంచలనం



విద్యార్థులను అభినందిస్తున్న, తిరుపతి

తిమ్మాపూర్: ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ ఎస్ఆర్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సంచలనం సృష్టించారు. జిల్లాలోని ఆరు బ్రాంచ్‌లకు చెందిన ఫస్ట్, సెకండియర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాలల జోనల్ ఇన్‌చార్జి నేదురు తిరుపతి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గుజ్జుల సాయిమణిదీప్‌రెడ్డి 992 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో ర్యాంకు పొందగా, జిల్లాలో అగ్రస్థానంలో నిలిచాడు. కన్న మణిదీప్, సీహెచ్ హన్సిక 991మార్కులు, ఎన్.వైష్ణవి, నామసాని వినూత్న, టి.ప్రభాస్ 990మార్కులు సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470మార్కులకు పోగుల ఆశ్రిత్ 468మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాడు. బండ అక్షయ, సామర్ల దీక్షిత్, టి.సంధ్య, సీహెచ్.కావ్య, ఈ పావని, కె.వినీల, యూ.శ్రీమై 467మార్కులు సాధించారు. మరో 29మంది 466 మార్కులు సాధించారు. 460పైన సుమారు 100మంది విద్యార్థులకుపైగా ఉన్నట్లు తిరుపతి తెలిపారు. బైపీసీ మొదటి సంవత్సరంలో కళాశాలలకు చెందిన కె.జాహ్నవి, ఎస్.పూజిత, పి.శ్రీహాసిని 436 మార్కులు సాధించి రాష్ట్రర్యాంకులు పొందారు. డి.ప్రత్యూష 435 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాళ్లు నాగార్జునరెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, మారుతి, డీన్ రవీందర్‌రెడ్డి, అశోక్, అధ్యాపకులు సన్మానించారు.

సత్తాచాటిన శ్రీ చైతన్య



విద్యార్థులను అభినందిస్తున్న, శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి

కరీంనగర్: ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో భూక్యా హారిక 988, జి.మహాలక్ష్మి 988, బైపీసీలో ఎం.వివేక్ 987, ఎంఈసీ లో టి.హారిక 965, సీఈసీలో జె.ప్రశాంత్ 972 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఆర్.వైష్ణవి 468మార్కులు, జి.శ్రీనిత్య, బి.వర్షిత్, బి.అక్షర, ఎస్. విష్ణువర్ధన్‌లు 467మార్కులు, 14 మంది విద్యార్థులకు 466 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్.భార్గవి, ఎస్.మేఘనశ్రీ, ఎ.అభ్యుదయ 436, జి.మధుహసిని 435 , ఎంఈసీలో ఆర్.హన్సిక 473, సీఈసీలో ఎ.మధుమిత 484 మార్కులు సాధించారు. వీరిని బుధవారం కళాశాలలో విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి సత్కరించారు. డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.